ప్రజాశక్తి

బుధవారం 10 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

టిటిడి, దుర్గగుడి పంచాగాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా.రజత్ భార్గవ, చిత్రంలో దేవాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, దుర్గగుడి ఇఒ కె.ఎస్. రామరావు

అంతా శుభమే జరగాలి

ఉగాది వేడుకల్లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఆకాంక్ష

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఉగాది అని, శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అన్ని విధాలా పురోగతి సాధించాలని, అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ) డాక్టర్ రజత్ భార్గవ అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డా.రజత్ భార్గవ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామరావు తదితరులు హాజరయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థాన పంచాగాన్ని, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పంచాగాన్ని ఆవిష్కరించి.. ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పండితులు కప్పగంతు సుబ్బరామ సోమయాజి సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో సకలం శుభప్రదమేనని, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్యం, సాంఘిక, ఆర్థిక, వాణిజ్య తదితర రంగాలన్నీ అభివద్ధి పథంలో నడుస్తాయని పేర్కొన్నారు. శాస్త్ర ధర్మం, శాంతి మార్గ పయనంతో అంతా మంచే జరుగుతుందన్నారు. జీవనోపాధి మార్గాలు సానుకూలంగా ఉంటాయని, పాడి పరిశ్రమ వర్ధిల్లుతుందని, వర్షాలు పంటలకు అనుకూలమైన సమయంలో పడటం వల్ల రైతులు సుభిక్షంగా ఉంటారని వివరించారు. వ్యాపార, వాణిజ్య రంగాలు

(మిగతా 6లో)

అన్నదాత గోడు పట్టదా?

పరిహారం కోసం మిచౌంగ్ తుపాను బాధిత రైతుల ఎదురుచూపు

కొనుగోళ్లు నిలిపివేతతో రోడ్ల పక్కనే ధాన్యం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

అన్నదాత గోడు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. గతేడాది డిసెంబర్‌లో మిచౌంగ్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. మరోపక్క ప్రభుత్వం ధాన్యం సేకరణ నిలిపివేయడంతో నూర్చిన ధాన్యాన్ని పది రోజులుగా రోడ్ల పక్కన రైతులు నిల్వ ఉంచాల్సిన దుస్థితి ఏర్పడింది.

పరిహారం కోసం ఎదురుచూపులు

గతేడాది డిసెంబర్లో వచ్చిన మిచౌంగ్ తుపానుతో కృష్ణాజిల్లాలో పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారం యంత్రాంగం పరిశీలించింది. విపత్తు నిబంధనలకు అనుగుణంగా 33 శాతానికిపైగా నష్టపోయిన బాధిత రైతుల వివరాలను సేకరించి తయారు చేసిన నివేదికలను సోషల్ ఆడిట్ తర్వాత ప్రభుత్వానికి పంపారు. జిల్లాలోని 92,3118 మంది రైతులకు సంబంధించి లక్షా 47 వేల 90 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో బాధిత రైతుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఇన్‌పుట్ సబ్సిడీ కింది గత నెల ఆరో తేదీన బటన్ నొక్కి రూ.99.90 కోట్లను జమ చేశారు. అయితే నెలరోజులైనా రైతుల ఖాతాల్లో నగదు జమకాలేదు. దీంతో తుపాను దెబ్బకు నష్టపోయి అప్పులపాలైన రైతులు నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నారు.

నూర్చిన ధాన్యం రోడ్లపైనే !

ఆర్థిక సంవత్సరం ముగిసిందనే కారణంతో మార్చి 31వ తేదీ తర్వాత ఆర్‌బికెల ద్వారా ధాన్యం సేకరణను ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో రబీలో అపరాల సాగు తర్వాత ఆలస్యంగా నూర్చిన ధాన్యం రైతుల వద్దే ఉండిపోయింది. ప్రయివేటు వ్యాపారులు, మిల్లర్లు మద్దతు ధరకు ఒక్కో బస్తాపైన (75 కిలోల బస్తా) రూ.200 నుంచి రూ.300 వరకు ధర తగ్గించి అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఎటూపాలుపోక ధాన్యం సంచులను కాటావేసి రోడ్లపక్కన నిల్వ ఉంచారు. కృష్ణాజిల్లా మొవ్వ మండలం అవురిపూడి గ్రామంలోనే 30 మంది చిన్న, సన్నకారు రైతుల ధాన్యం రోడ్లపక్కన, గ్రామంలోని ఆలయ ప్రాంగణంలోనూ, ఇతర ఖాళీ ప్రదేశాల్లో నిల్వ ఉంచారు. 2 వేల సారలు (సార 45 కిలోల బస్తా) గ్రామంలో వివిధ ప్రాంతాల్లో నిల్వ ఉండిపోయాయి. ఈ ఒక్క గ్రామంలోనే కాదు...పామర్రు, పమిడిముక్కల, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం పెద్దఎత్తున నిల్వ ఉండిపోయింది. అందువల్ల ప్రభుత్వం వెంటనే రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకె) ద్వారా కొనుగోళ్లను కొనసాగించాలని రైతులు కోరుతున్నారు.

మొవ్వ మండలం అవురిపూడి గ్రామంలో రోడ్డు పక్కన నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలకు రాత్రి సమయంలో కాపలాగా ఉన్న రైతు

నాలుగు ఎకరాల్లో పంటకు పరిహారం రావాలి

బి.వెంకట భాగ్యలక్ష్మి, రైతు, ములపర్రు, బంటుమిల్లి మండలం

తుపానుకు నాలుగు ఎకరాల్లో పంట పనలు నీట మునిగిపోయాయి. ఎకరాకు రూ.25 వేలకుపైగా నష్టం వాటిల్లింది. పెట్టిన పెట్టుబడులు రాక అప్పులపాలయ్యాం. ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చి ఆదుకుంటుందని ఎదురుచూస్తున్నాం.

ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి

పెద్దిబోయిన సాంబశివరావు, రైతు, అవురిపూడి, మొవ్వ మండలం

ధాన్యం నూర్చి పది రోజులైంది. వ్యాపారులు ధర తగ్గించి అడుతున్నారు. 200 సారలు రోడ్డుపక్కనే నిల్వ ఉంచా. ఆర్‌బికెల ద్వారా త్వరలో కొంటామని అధికారులు చెబుతున్నారు. ధాన్యం నిల్వ ఉంచడానికి పరజాలకు రోజు రూ.40 అద్దె చెల్లించాలి. ధాన్యం బస్తాలకు రాత్రుళ్ళు కాపలా ఉండాల్సి వస్తోంది. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

వంగవీటి రాధాతో భేటీ అయిన కేశినేని చిన్ని, బొప్పన భవకుమార్

వంగవీటి రాధాతో కేశినేని చిన్ని భేటీ

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి నాయకులు వంగవీటి రాధాతో మంగళవారం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) భేటీ అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా చిన్ని మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే వంగవీటి రాధాకు సముచిత స్థానం ఉంటుందన్నారు. రాధా నిస్వార్థ ప్రజా నాయకుడని, కల్మషం లేని వ్యక్తి అని అన్నారు. ఉమ్మడి కష్ణా జిల్లాతోపాటు రాష్ట్రం అంతటా ఆయన టిడిపి విజయానికి చేస్తున్న ప్రచారం పార్టీకి మరింత ప్రయోజకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొప్పన భవకుమార్ పాల్గొన్నారు.

దుర్గగుడిలో ప్రత్యేక పూజలు

వెండి రథం ఊరేగింపు

వార్త 6లో

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : బుధవారం సాయంత్రం 6.36

ఎంఎల్ఎ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన సందర్భంగా మండలానికి చెందిన ఫ్రెండ్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శ్రీరాంపురం గ్రామానికి చెందిన నాదెళ్ల తరుణ్ సాయి, హేమంత్ చౌదరి ఆర్థిక సహాయంతో ఉదయంపూట, మండల శివారు కొత్త రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సాయిరాం మ్యాంగో మార్కెట్ అధినేత టిడిపి యువ నాయకులు గోగులమూడి రవీంద్ర రెడ్డి ఆర్థిక సహాయంతో సాయంత్రం పూట ప్రేమవిందు (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, చాట్ల చందా, మల్లాది పోతురాజు, ఉప సర్పంచి కొండపల్లి బాబు, రామారావు, అచ్చియ్య, జగదీష్, శివనాగులు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు అండగా జగన్ ప్రభుత్వం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సొంత వాహనంతో స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు, ఎండీయూ ఆపరేటర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ పక్కన నూతనంగా నిర్మించిన జగ్గయ్యపేట కార్ స్టాండ్‌ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులను సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే అమలు చేస్తున్న వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి లబ్ధిదారుకు ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిటాల భాస్కర్ రావు, మంచంశెట్టి అప్పారావు, కరిశే రమేష్, షేక్ సిరారుద్దీన్, అన్నే రామారావు, పిల్లలమర్రి రాంబాబు, మహమ్మద్ ఈసూబు తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి శ్రీనివాస్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంగి శ్రీనివాస్ యాదవ్ ఇటీవల కొన్ని అనివార్య కారణాలతో టిడిపిలోకి వెళ్ళారు. మంగళ వారం పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ జంగాల వాసు యాదవ్ ఆధ్వర్యంలో తిరిగి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు తమ పార్టీలో వారిని వారి పార్టీలోకి చేర్చుకునేందుకు అనేకమైన ప్రయత్నాలు చేస్తూ ఉంటారని వారి మాటలు నమ్మి మోసపోకుండా నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల జానకిరామయ్య, మండల బీసీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'మనోభావాలను దెబ్బతీసేలా వసంత వ్యవహారం'

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మైలవరం నియోజకవర్గంలో కొన్ని తెల్ల ఏనుగుల పాదాల కింద టిడిపి నలిగి పోతుందని టిడిపి మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పాలంకి సురేష్ రెడ్డి అన్నారు. శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పుట్టినరోజు సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా, కేసులతో భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేసినా కార్యాకర్తలు వాటిని భరించి పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా వసంత వ్యవహరించి టిడిపి, కార్యాకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని అందలం ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించి నట్లు వంద కోట్ల రూపాయలతో సీటు కొనుక్కున్న వ్యక్తి అవినీతికి పాల్పడిన వారిని పార్టీలోకి ఆహ్వానించారని, ఆ రోజు తాను పత్రికాముఖంగా చెబితే ఇప్పటికీ స్పందన లేదని విమర్శించారు. టిడిపి నాయకులకంటే వైసిపి నేతలతోనే వసంతకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయని, కానీ టిడిపి నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

12 టన్నుల ఇసుక స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం ఇసుక రీచ్ నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్‌లను మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో పట్టుకున్నారు. మల్కాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి 12 టన్నుల ఇసుకను సీజ్ చేసి తదుపరి చర్యల నిమితం చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జగ్గయ్యపేట స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జగ్గయ్యపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలలో ఏ ఇసుక రీచ్‌కూ అధికారికంగా అనుమతులు లేవని, ఎవరైనా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న రవి కిరణ్

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల తనిఖీ

పెనుగంచిప్రోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్‌లను నందిగామ ఎసిపి రవి కిరణ్ మంగళవారం సందర్శించారు. మండలంలోని తోటచర్ల, నవాబుపేట, ముండ్లపాడు, పెనుగంచిప్రోలు, లింగగూడెం గ్రామాలలో ఉన్న పోలింగ్ స్టేషన్లను పరిశీలించి, ప్రశాంతమైన వాతావరంలో ఎన్నికలు నిర్వహించేందుకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలో ఎసిపి నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్ రానున్నటువంటి ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని, వారి వారి ఓటు హక్కును ప్రశాంతమైనటువంటి వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించే లాగా పోలీసు అన్నివేళలా అందుబాటులో ఉంటారని కావున ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఎస్ఐ వి.సతీష్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో మాట్లాడుతున్న ఎసిపి రవికిరణ్

వీరులపాడులో మాట్లాడుతున్న ఎస్ఐ

కవ్వింపు చర్యలకు పాల్పడొద్దు

ప్రజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోని చెన్నారావు పాలెం గ్రామంలో మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహాలక్ష్ముడు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగదు మద్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలపై దృష్టి నిలిపామన్నారు ప్రతి ఒక్కరూ ఎవరి ఓటు హక్కును వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఎవరైనా ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **గంపలగూడెం :** జరగనున్న ఎంపి ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో వివాదాస్పద వ్యాఖ్యలు ఎవరు చేసిన చట్టపరమైన చర్యలు చేపడతామని స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి మంగళవారం గాదె వారి గూడెంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో సిఐఎస్ బలగాలతో కవాతు నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాము ఉన్నామని ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉరండటంతో ఏ పార్టీ విషయమైనా ఎవరూ వివాదాస్పదంగా మాట్లాడొద్దని వివరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని, ఈ సందర్భంగా శ్రీనివాస్ కోరారు. **వత్సవాయి :** ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగాలని, ప్రజలకు తామున్నాం అంటూ పోలీసుల భరోసా ఇస్తున్నారు. మంగళవారం పోలీసు సిబ్బంది వత్సవాయి మండలంలో ఇందుకు పల్లి, కన్నివీడు గ్రామాల్లో మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు.

గంపలగూడెంలో మాట్లాడుతున్న ఎస్ఐ మహాలక్ష్ముడు

వత్సవాయిలో పోలీసుల కవాతు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గోల్డ్ షాప్ సెంటర్‌లో శ్రీ శ్రీ వెంకట సాయి జ్యూయలరిస్ దాతల సహకారంతో మంగళవారం మజ్జిగ పంపిణీ ప్రొఫెషనల్ ఎక్సైజ్ ఎస్ఐ సునీల్ కుమార్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు, వాసవి కపుల్స క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య మహిళలవిభాగం అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు తుమ్మేపల్లి చిన్న, ఇన్ఫర్మేషన్ టెక్నాలిజీ విభాగం అధ్యక్షులు డోకుపర్తి సురేష్, వాసవి క్లబ్ రిజన్ చైర్మన్ కె.కొండ, ఎం.హనుమంతరావు, వరగాని రాజశేఖర్ తదితరలు పాల్గొన్నారు.

సంవత్సరం పన్ను ఒకేసారి కడితే 5 శాతం రాయితీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-2025 సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్నులపై రెండు అర్ధ సంవత్సరాలకు ఏకమొత్తంలో ఈ నెల 30వ తేదీలోగా చెల్లించిన వారికి 5శాతం రిబేట్ (రాయితీ) అవకాశం కల్పించారు. సదరు పన్ను చెల్లింపుదారులు పురపాలక సంఘ కార్యాలయంలో గానీ, చెక్కు లేదా డి.డి రూపంలో గానీ, https://cdma.ap.gov.in/ వెబ్ సైట్‌లో గాని చెల్లింపులు చేయవచ్చని కమిషనర్ సిహెచ్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో గల చెల్లింపుదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సౌమ్యకు సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం కాకాని నగర్‌లో మంగళవారం ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యను ఆమె కార్యాలయంలో ఎక్స్ సర్వీస్ మెన్ జిల్లా అధ్యక్షులు మోటూరి శంకర్రావు, నియోజకవర్గ అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, అన్ని రామారావు తదితరులు కలుసుకొని శాలువాతో సత్కరించారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండలంలోని, సుబ్బాయిగూడెం గ్రామంలో సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు మంగళవారం ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పాల్గొని ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగమణి, రాష్ట్ర నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవి కుమార్, మండల వైసీపీ అధ్యక్షుడు భాస్కరరావు, బెజవాడ శ్రీనివాసరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న సామినేని ఉదయభాను

సవాళ్లను అధిగమించి విధులు నిర్వర్తించాలి

ఉగాది వేడుకల్లో కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ఉగాది వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికల సంవత్సరంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు.జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం కలెక్టరేట్ లో స్పందన మీటింగ్ హాలులో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది.జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి లతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.పేరులోనే క్రోధం ఉంది, క్రోధాన్ని అధిగమించి మా విధుల్లో ఎలా ముందుకు వెళతామో, అలాగే ఈ ఏడాది ఎన్నికల సంవత్సరం, అనేక సవాళ్లు ఎదురవుతాయని, వాటిని అధిగమించే శక్తి నివ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం వేద పండితులు అతిథులకు ఆశీర్వచనం పలికారు. ఈ వేడుకల సందర్భంగా దేవాదాయ శాఖ తరపున వేద పండితులు, అర్చక స్వాములను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు.దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నటరాజ షణ్ముగం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.తొలుత వేద పండితులు వేద ప్రవచనం చేశారు.అనంతరం వేద పండిత. ముత్తేవి శ్రీనివాస శశికాంత్ పంచాంగ శ్రవణం చదివి వినిపించారు.షడ్రుచులు మేళవించి సంప్రదాయబద్ధంగా తయారు చేసిన ఉగాది పచ్చడి అతిథిలతో సహా ఆహుతులందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, సమాచార శాఖ డి డి వెంకటేశ్వర ప్రసాద్, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు సర్వే ఏడి మనిషా త్రిపాఠి వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, చీఫ్ కోచ్ ఝాన్సీ, ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిఎస్ ఎదుట నాని నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం తాలుకా ఎస్ఐ చాణిక్య టిడిపి వాళ్లకి కొమ్ము కాస్తున్నారంటూ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) స్టేషన్ వద్ద మంగళవారం నిరసన తెలిపారు. గత రెండు రోజుల క్రితం పోతేపల్లి పంచాయితీ ఉల్లిపాలెంలో నూకాలమ్మ జాతర వద్ద సంబరంలో ఉన్న టిడిపి సానుభూతిపరులైన కేశన ధర్మతేజ, కేశన మహేష్‌లపై 50వ డివిజన్ కు చెందిన వైసిపి సానుభూతిపరులు దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో నిందితులైన గుడివాక భాను సాయి, నిఖిల్, చలమలశెట్టి వెంకటేష్‌లను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. టిడిపి వాళ్ల ముందు వైసిపి సానుభూతిపరులపై ఎస్ఐ చాణక్య చెయ్యి చేసుకున్నారని పేర్ని నాని ఆరోపించారు. ఎస్ఐని సస్పెండ్ చేయాలని వైసిపి కార్యకర్తలతో కలిసి స్టేషన్ వద్ద బైఠాయించారు. విషయం తెలుసుకున్న డిఎస్పి అబ్దుల్ సుబానీ పేర్ని నానితో చర్చలు జరిపి ఎస్ఐపై వచ్చిన ఆరోపణలపై శాఖాపరమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

అగ్నిప్రమాదంలో హోటల్ దగ్ధం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం దావాజీగూడెం పామర్తి నగర్ సెంటర్లో హోటల్లో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సామాగ్రి, విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. స్థానికుల కథనం ప్రకారం లక్ష్మీ టిఫిన్ సెంటర్లో ప్రమాదం జరిగింది. సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లుగా యజమాని శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయని చెబుతున్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-గూడూరు: పెడన నియోజకవర్గం గూడూరు మండలం పీజీ లంక గ్రామంలో మసీదులో మంగళవారం ముస్లిం సోదరులతో సమావేశమై తదనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పెడన నియోజకవర్గ జనసేన బిజెపి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలీమ్, ఆకులమన్నాడు సర్పంచ్ రఫీ, కాసగాని శ్రీనివాసరావు, ఎన్ ఏ బేగ్,సూరారపు ఆంజనేయులు, అన్వార్ బాషా, ఖాళీక్, కాత్రగడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లికి చేరిన సంకల్ప యాత్ర

ప్రజాశక్తి-చల్లపల్లి: టిడిపి, జనసేన, బిజెపి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు చల్లపల్లిలో ప్రజలు స్వాగతం పలికారు. మంగళవారం చేపట్టిన సంకల్పయాత్ర శ్రీకాకుళం నుండి బయలుదేరి కొడాలి మీదుగా చల్లపల్లి చేరుకుంది. మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్‌ను కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. సంకల్పయాత్ర చల్లపల్లికి చేరుకోవడంతో ట్రాఫిక్ అంతరాయము ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ యాత్రలో కొనకళ్ల నారాయణరావు, విమల్ కృష్ణ, వెంకటేశ్వరరావు, మండల వెంకట్రామ్, మోర్ల రాంబాబు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొన్నారు.

సంకల్ప యాత్రకు తరలివెళ్లిన నేతలు

ప్రజాశక్తి-కోడూరు: శ్రీకాకుళం నుంచి అవనిగడ్డ వరకు జనసేన టిడిపి బిజెపి పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన సంకల్ప

కోడూరులో...

చల్లపల్లిలో...

ర్యాలీకి కోడూరు మండలం నుంచి భారీగా కూటమి శ్రేణులు తరలి వెళ్లారు. కోడూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, ఉల్లి శేషగిరిరావు ఆధ్వర్యంలో జనసేన, టిడిపి బిజెపి చెందిన కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ఘంటసాల మండలం శ్రీకాకుళంకు బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. **మోపిదేవి:** అవనిగడ్డ నియోజకవర్గం జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్, పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలసౌరి పోటీ చేస్తున్న సందర్భంగా అవనిగడ్డ వస్తున్న బాలసౌరికి స్వాగతం పలుకుతూ శ్రీకాకుళం నుండి అవనిగడ్డ వరకు టిడిపి, జనసేన కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మోపిదేవి సెంటర్లో పోషదుపు రత్న గోపాల్, నడకదుటి జనార్దన్ రావు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.

వాలంటీర్లపై కపట ప్రేమ : నాని

ప్రజాశక్తి-గుడివాడ: వాలంటీర్ల వ్యవస్థను నాశనం చేద్దామనుకున్న చంద్రబాబు నేడు వాలంటీర్లపై కల్లబొల్లి ప్రేమ వలకపోస్తున్నాడని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం గుడివాడ వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ చంద్రబాబు కుటిల వాగ్దానాలను ఎవరు నమ్మరని ప్రజల్లో తిరుగుబాటు రావడంతోనే చంద్రబాబు యూటర్న్ తీసుకున్నాడన్నారు. ప్రభుత్వ సేవలను నేరుగా పేద మధ్య తరగతి వర్గాలకు వాలంటీర్ల ద్వారా అందించడంతో సీఎం జగన్ ప్రభుత్వం పై ప్రజలందరికి

నమ్మకం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటిని దుర్వినియోగించొద్దు : డిఇ

ప్రజాశక్తి-పెడన: రామరాజుపాలెం ఛానల్ నుంచి ప్రవహిస్తున్న నీటిని ఆయా గ్రామాల్లోని చెరువులకు చేరేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ డిఈ చలమలశెట్టి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన గూడూరు మండలం రామరాజుపాలెం నుంచి బందరు పెడన మండలాల మీదుగా జింజేరు, అచ్చయ్య వారి పాలెం గ్రామాల వరకు రామరాజు పాలెం చానల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలోని అడ్డుగా ఉన్న తూడు, గుర్రపుడెక్కు సిబ్బంది చేత తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకే ఈ నీటిని విడుదల చేస్తున్నామన్నారు. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగపరిచేలా ఆయా శాఖల అధికారులు కూడా సమీక్షించాలని ఆయన సూచించారు. ఈ నీటిని గ్రామాల్లోని పంచాయతీ చెరువులకు కాకుండా చేపల, రొయ్యల చెరువులకు దుర్వినియోగం చేస్తే వారిపై

చెరువులో గుర్రపుడెక్కను తొలగిస్తున్న సిబ్బంది

చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రింబవళ్లు కాల్వల వెంబడి గస్తీ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. నీటిపారుదల శాఖ ఏఈ ఈ కేవీ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

బందరు అభివృద్ధే ముఖ్యం : రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బందరు నియోజక వర్గ అభివృద్ధి,బందరు ప్రజలు అభ్యున్నతే తనకి ముఖ్యం అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక ఒకటో డివిజన్ ఆనంద్‌పేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ అధికారం, పదవులు అనేవి శాశ్వతం కాదని బందరు అభివృద్ధి, బందరు ప్రజలు అభ్యున్నతే ముఖ్యం అన్నారు. వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ధరలను అదుపు చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రం తో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంఛార్జి బత్తిన దాస్,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతిని మంగళవారం స్థానిక మోదు మూడి శ్రీహరి రావు భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో బందరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ పూలమాలవేసి మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు విద్యాభ్యాసము నుండే నాయకత్వ లక్షణాలతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. జిల్లా కార్యదర్శి రాష్ట్ర , జాతీయ కార్యదర్శి స్థానానికి ఎదిగారని గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలోనూ చల్లపల్లి జమిందారు బంజరు భూములను పేదలకు ఇప్పించడం లోను అలుపెరగని పోరాటం చేశారన్నారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్న రోజుల్లో జైలు జీవితం గడిపారన్నారు.అనేక ఉద్యమాల్లో పాల్గొని పార్టీ క్రమశిక్షణకు నిర్మాణానికి ఎంతో కృషి చేశారన్నారు. చివరకు తన ఆస్తిని కూడా పార్టీకి ఇచ్చిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ పట్టణ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తురక లక్ష్మణరావు, ఆర్టీసీ కార్మిక యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, హుసేన్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రజా కమిటీ అధ్యక్షులు షేక్ గయాసుద్దీన్ (ఐజా) ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. మంగళవారం భవానీపురంలోని రజా మసీద్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 1000 మంది పేద ముస్లిం కుటుంబాలకు వారు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు వీలుగా రజా కమిటీ తరపున రంజాన్ తోఫాను అందజేసినట్లు ఐజా చెప్పారు. ప్రతి ఏటా రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా రజా కమిటీ తరపున పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఏడాది కూడా 13 రకాల నిత్యావసర సరుకులను రంజాన్ తోఫాలో అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఏప్రిల్ 5వ తేదీ బాబు జగ్జీవన్ రావ్ జయంతిని, ఏప్రిల్ 14వ తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి తో పాటు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతికి కూడా నిధులు కేటాయించాలని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.రావు ప్రభుత్వాన్ని సోమవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లకు ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రావ్ జయంతిని, ఏప్రిల్ 14 తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిధులు కేటాయించినట్లు జీఓ విడుదల చేశారని తెలిపారు. ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని విస్మరించడ విచారకరమని అన్నారు. 55 శాతం ఉన్న బలహీన వర్గాలను ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు.

వృద్ధులతో సమయం కేటాయించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నిత్యం ఏదో ఒక పనిలో బిజీగా గడుపుతున్న యువత వృద్ధులతో కాసేపు మాట్లాడే ప్రయత్నం చేయడం లేదని, తప్పనిసరిగా వృద్ధులకు సమయం కేటాయించాలి అని కొండపల్లి మునిసిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మొగిలి దయ అన్నారు. మంగళవారం నాడు ఆయన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కొండపల్లి మునిసిపాలిటీ పరిధిలోని ఎస్‌టి కాలనీలో ఉన్న పలువురు వృద్ధులను, గ్రామస్తులను కలుసుకుని వారిని ఆప్యాయంగా పలకరించి శ్రీ క్రోధినామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వద్దులకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఇబ్రహీంపట్నంలోని ఆర్టీసీ డిపో వెనక ప్రాంతంలో ఉన్న పలువురు గ్రామస్తులను కలుసుకుని ఆప్యాయంగా పలకరించి శ్రీ క్రోధినామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ కూడా వృద్ధులకు మిఠాయిలు పంచిపెట్టారు.

వైసిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని ఊటుకూరు గ్రామంలో మంగళవారం రాత్రి అక్కడి ముస్లింల ఇఫ్తార్ విందు జరిగింది. స్థానిక వైసిపి ముఖ్య నేత, ఎన్టీఆర్ జిల్లా ఆ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆలపాటి ఉమామహేశ్వరరావు సౌజన్యంతో ఈ విందు ఏర్పాటయినట్లు ముస్లిం సోదరులు తెలిపారు.

ఆకుపై మసీదు చిత్రం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం పట్టణానికి చెందిన చిత్రకారుడు అల్లి చంద్రశేఖర్ మోదుగ ఆకు పై వాటర్ కలర్స్, కలర్ పెన్సిల్స్, చాక్ పీస్‌లతో మసీద్ చిత్రాన్ని గీశారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న సుజనా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వై.సత్యనారాయణ సుజనా చౌదరి మంగళవారం దర్శించుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ప్రారంభం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర అందరికీ బాగుండాలని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీయార్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బిజెపి బిజెపి రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ పాతూరి నాగభూషణం రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొబ్బూరి శ్రీరామ్, తెలుగుదేశం నాయకుడు ఎంఎస్ బేగ్

బిజెపి పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ పొట్టి శ్రీహరి ఓబీసీ మోర్చా కోశాధికారి బి ఎస్ కే పట్నాయక్, ఎన్టీఆర్ జిల్లా మీడియా ఇన్ఛార్జ్ ప్రభు కుమార్, పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో కెమికల్ ఫ్యాక్టరీలు చెలగాటం

జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థి మధు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్ ఆటోనగర్‌లో ఉన్న మూడు కెమికల్ ఫ్యాక్టరీలు ప్రజాప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరిసే మధు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డరోడ్ సమీపంలో గల ఆటోనగర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రజలప్రాణాలు గాలికి వదిలేస్తున్నారన్నారు. ఆటోనగర్‌లోని మూడు కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వచ్చే విషపూరితమైన నీరు గతంలో మూగజీవులు పశువులు, గొర్రెలు తాగి మరణించాయన్నారు.

సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రజానీకానికి మేలు చేయని అధికారులపైన తక్షణమే ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికైనా కార్మికశాఖ అధికారులు స్పందించి కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని కోరారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - విస్సన్నపేట : రెడ్డిగూడెంరోడ్‌లో మండల వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవానికి పార్లమెంట్ మెంబర్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి హాజరయ్యారు. కేశినేని నాని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు దళితులకు తీసుకొచ్చిన జగన్‌ను గెలిపించుకోవాలని స్వామిదాసును తిరువూరు నుండి అధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిదనీ ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలు పార్టీ కండువా వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి మాజీ కెడిసిసి డైరెక్టర్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఐజిఎం స్టేడియంలో ఈద్ నమాజ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి ఏటాలానే ఈ ఏడాది కూడా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో బహిరంగ ఈద్ నమాజ్ నిర్వహిస్తున్నట్లు ఈద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కాలేషా వలీ, మునీర్ అహ్మద్ షేక్‌లు తెలిపారు. ఈద్ నమాజ్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం నమాజు నిర్వహించే ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలేశావళి మునీర్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ రోజు ఉదయం 7:15 గంటలకు ప్రసంగం, 8 గంటలకు నమాజు ఉంటుందని వారు పేర్కొన్నారు. నమాజు నిర్వహించు కునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు నగరంలోని ముస్లిం సోదరులు అత్యధిక సంఖ్యలో

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈద్ కమిటీ సభ్యులు అన్వర్ పాషా ఇర్ఫాన్ ముక్తార్ అలీ, సయ్యద్ ఆలీం, డాక్టర్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సమావేశం

ప్రజాశక్తి - భవానీ పురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో మంగళవారం 43వ డివిజన్ కార్పొరేటర్ బాపట్ల కోటిరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అసిఫ్ ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ పాల్గొని రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన అభివద్ధి సంక్షేమం వివరించాలని, ఆసిఫ్‌ను గెలిపించాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల రజిని, బెవర నాగేశ్వరరావు, మద్దు లక్ష్మి, ప్రసాద్, బి.రవి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

విస్సన్నపేటలో కొలికపూడి ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ టిడిపి అభ్యర్థి కొలికపూడి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణు టిడిపి పట్టణ టౌన్ అధ్యక్షులు మర్రి బయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు), భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా విస్సన్నపేట మండలాధ్యక్షుడు రామ్ కొండలరావు, ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్లలో శ్రీనివాస్ థియేటర్ వెనుక గల ఖాళీ స్థలంలో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. మధ్యాహ్నం సమయంలో శ్రీనివాస్ థియేటర్ వెనుక ఖాళీ స్థలంలో వెదురు పొదల్లో ఆకతాయిలు మంట వేసి వెళ్ళినట్లు చుట్టుపక్కల వారు కంచికచర్ల అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఎగిసి పడుతున్న మంటలను అదుపు చేశారు. చుట్టుపక్కల వారి సహాయసహకారాలతో కలిసి మంటలను అదుపు చేశారు.

35 రోజులుగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : జగన్ మళ్లీ సిఎం అవ్వాలని 175 అసెంబ్లీ నియోజకవర్గాలు గెలవాలని వైసిపి, జగన్ మోహన్ రెడ్డి వీరాభిమాని సన్యాసిరావు 35 రోజుల నుండి శ్రీకాకుళం నుంచి బైక్ ర్యాలీగా ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నాడు. సన్యాసిరావు ఉగాది సందర్భంగా మండల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ఇక్కడకు విచ్చేయగా అతని కలిసి తాతకుంట్ల వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ కాలేషా సంతోషం వ్యక్తం చేశారు.

డ్రెయినేజీలో మృతదేహం

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్మ పాద అపార్ట్‌మెంట్ ఏరియాలో డ్రెయినేజీ కాలువలో ఓ గుర్తు తెలియని మగ మృతదేహం పడి ఉంది. ఈ సంఘటన మంగళవారం వెలుగు చూసింది. స్థానిక విఎంసి అధికారులు సమీపంలోని 128 సచివాలయంలో పనిచేస్తున్న ఎంఎస్‌కె కె.ఈస్టర్ రాణికి మంగళవారం సమాచారం అందజేశారు. ఆమె సంఘటన ప్రాంతానికి వెళ్లి పరిస్థితి చూసి భవానీపురం పోలీసులకు తెలిపింది. విచారణ జరిపిన పోలీసులకు మృతుడి వివరాలు తెలియరాలేదు. రోడ్డు పక్కన సైడ్ కాల్వలో ఎవరో గుర్తుతెలియని 40 సంవత్సరాల వయస్సు గలవ్యక్తి చనిపోయి ఉండటంతో పోలీసు వారికి సమాచారం రావడంతో భవానీపురం పోలీసులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన వ్యక్తి ఆచూకీ తెలిస్తే భవానీపురం పోలీసులకు తెలియజేయాలని సిఐ కోరారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన 20 మంది వాలంటీర్లు తమ విధుల నుండి రాజీనామా చేశారు. ఈ మేరకు అచ్చా ఎండిఒ తీసి కేజే భరత్ రాజ్ రాజీనామా పత్రాన్ని సమర్పించారు. వాలంటీర్లు మాట్లాడుతూ విధుల్లో ఎటువంటి విధానాలకు తావు లేకుండా పార్టీ కులం మతం అంటూ విభేదాలు లేకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందించినట్లు తెలిపారు. ప్రతిపక్షాల తీరు నిరసిస్తూ తమ విధులు నుండి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

దర్గాలో ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా వారి దర్గాను మైలవరం టిడిపి ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం సందర్శించారు. కెపితో పాటు ఆయన తనయుడు ధీమంత్ సాయి కూడా పాల్గొన్నారు. ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా వసంత కృష్ణ ప్రసాద్‌ని ఘనంగా స్వాగతించారు. వారిని సాదరంగా ఆహ్వానించి ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఘనంగా సత్కరించారు. దర్గాలో బాబాకి పుష్పాలు, మాలలు, ఛాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని మద్దులపర్వ, రెడ్డిగూడెం, కుదప, నాగులూరు, కూనపరాజుపర్వ, రుద్రవరం, నరుకుళ్ళపాడు, గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైసిపి నుండి టిడిపిలోకి చేరేందుకు మైలవరం తరలివెళ్లారు. వైసిపి మండల మాజీ అధ్యక్షులు పాలంకి మోహన మురళిరెడ్డి, ఆపార్టీ జిల్లా యువనాయకుడు చీపు కష్ణ, వైసిపి సీనియర్ నాయకుడు గోగులమూడి రవీంద్రరెడ్డి, వైసిపి ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు వీరమళ్ళ సుధాకర్, రెడ్డిగూడెం మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణల ఆధ్వర్యంలో సుమారు 250 మందికిపైగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆధ్వర్యంలో టిడిపిలో చేరేందుకు మైలవరం తరలి వెళ్లారు.

నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు

ప్రజాశక్తి-గన్నవరం: మండల పరిధిలో 21 గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయా లని నిర్ణయించింది. నిధులు మంజూరు చేసింది. రూ.6 లక్షల నుండి 13 లక్షలు వరకు ఖ ర్చు చేస్తోంది. గన్నవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో వీటి నిర్మా ణానికి నిధు లు మంజూరు చేశారు. గన్నవరం, బుద్దవరం, కేసరపల్లి, ముస్తాబాద మేజర్ పంచాయతీలు న్నాయి. వీటిలో సంపద కేంద్రాలకు నిధులు మంజూరు చేశారు. కేసరపల్లిలో 13 లక్షలతో నిర్మాణం చేయగా, మిగిలిన చోట్ల 3 నుండి 6 లక్షలతో కేంద్రాలునిర్మాణం చేశారు. మొత్తం వీటి నిర్మాణానికి రూ.1.80 కోట్లు ఖ ర్చు చేశారు. గన్నవరం, కేసరపల్లి, సావరగూడెం సహా 15 పంచాయతీల్లో కేంద్రాల నిర్మాణాలు పూర్తయ్యాంది. గన్నవరంలోని కేంద్రం నిరుపయోగంగా మారింది. చెత్త నుండి సందప రావడం లే దు. నిర్మించిన కేంద్రం శిధిలావస్థకు చేరుకుంది. కానీ ఇంత వరకు వినియోగంలోకి రాలేదు. నాలుగు రోజుల కంపోస్టు ఎరువు తయారు చేసి సరిపెట్టారు. తర్వాత దీనిని పట్టించుకున్న నాధుడు లేరూ.3 లక్షల వ్యయంతో తాటాకులో పైకపు వేసి దీనిని నిర్మించి నిధులు దుర్వినియోగం చేశారు. ఈదురు గాలులకు తాటాలకులులేచిపోయాయి. ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో శిధిలావస్థకు చేరుతుంది. తలుపులు చెదలు పట్టి ఊడిపోయాయి. ఇంత ఖర్చు పెట్టి నిర్మించిన కేంద్రం అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా తయారైంది.

కేసరపల్లిలో సంపద కేంద్రం రేకుల షెడ్డుతో కట్టినా ఉపయోగం లోకి తీసుకురావడంలో అధికారులు పట్టించుకోవడంలేదని అంటున్నారు. రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన దీనిని అందుబాటులోకి తీసుకురావడం లేదు. చెత్తను తీసుకొచ్చి తగులబెడుతున్నారు. రహదారిపై వెళ్లే వారికి అసౌకర్యం కలుగుతోంది. ఇదిలా ఉంటే సారవగూడెం కేంద్రం నిరుపయోగంగా ఉంది. మిగతాపంచాయతీ నిర్మాణాలు పూర్తయినా ప్రారంభించకపోవడంపట్ల జనాలు నిరసన తెలిపారు. కొన్ని చోట్ల నిర్మాణాలు సాగుతూనే ఉన్నాయి. దీంతో పంచాయతీల్లో ఎక్కడ చూసినా చెత్త సమస్యే కనిపి స్తోంది. అందుబాటులో సంపద కేంద్రాలను ఎందుకు ఉపయోగించుకోవడం లేదో తెలియడం లేదు. లక్షలు వ్యయం చేసి లక్ష్యాన్ని గాలికి వదిలేశారని జనాలు మండిపడుతున్నారు. చెత్తను ఎక్కడ పోసి నిప్పు పెడుతున్నారు. దీంతో పొగ, విషయవాయువులతో ఇబ్బందులు పడుతున్నారు. సంపద మాట పక్కన పెడితే కనీసం చెత్త ను లేకుండా చేయాలనే ఆలోచనకు విఘాతం కలుగుతోంది. ఇప్పటికైనా అధికారులు రంగంలోకి దిగి చెత్త నుండి సంపద కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న జెసి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మంగళవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రములను చిత్రపటాన్ని ప్రసాదము అందజేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

అధికారంలోకి రాగానే బిసి డిక్లరేషన్ : రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బీసీ ల మద్దతు కూటమి అభ్యర్థులకేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కుక్కల వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఈశ్వర్ రెసిడెన్సీలో రాష్ట్ర టిడిపి బీసీ ఫెడరేషన్ చైర్మన్, పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గత సాధారణ ఎన్నికలు పలితాలు వచ్చిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రములో వివిధ ప్రాంతములు పర్యటించి జనాభా లో సగం, వందకు పైగా కులాలు ఉన్న బీసీ సంఘాల సమాఖ్య ప్రతినిధులను, కులాల పెద్దలను, పేదలను నేరుగా కలవడం జరిగిందన్నారు. రాష్ట్ర బీసీ ఫెడరేషన్ చైర్మన్ హోదాలో బీసీ ల స్థితి గతులు మెరుగు పరచడం కోసం పెద్దలు యనమల రామకృష్ణుడు, కింజరపు అచ్చయ్య నాయుడుతో అనేక మార్లు చర్చలు జరిపి రాష్ట్ర స్థాయిలో జనసేన ,టీడీపీ పెద్దలు, నాయకులతో మంగళగిరిలో వర్క్ షాప్ నిర్వహించి ఒక సమగ్రమైన నివేదికను చంద్రబాబు నాయుడి అందచేసిన అనంతరము న్యాయ సమీక్ష జరిపి, పోలిట్ బ్యూరో లో

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

చర్చించి రాబోవు తెలుగుదేశం ,జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో బీసీల అభ్యున్నతికి చేపట్టే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భముగా బీసీ డిక్లరేషన్‌లోని పది అంశాలను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపిచంద్, పిప్పళ్ల కాంతారావు, మాధిరెడ్డి రాము, మత్స్యకార సంఘ నాయకులు నడకుదటి వెంకటేశ్వరరావు, బందరు నియోజకవర్గ టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు గోకుల్ శివ, బందరు మండల బీసీ విభాగం అధ్యక్షులు కోమటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రోధి నామ ఉగాది సందర్భంగా అమ్మవారి వేటి మండపంలో బ్రహ్మశ్రీ జెపివిన్ శర్మ పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు పాల్గొన్నారు.

మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన ఆస్థాన వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ పంచాంగ పఠనం చేశారు. 65 సంవత్సరాలు పైబడిన అర్చకులకు ఉగాది కానుకగా రూ.10,116 శ్రీకాకుళేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులుగా నిధులు నిర్వహించుచున్న అగ్నిహోత్రం భాస్కరాచార్యులుకి చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఏజీఅండ్ఎస్ఏఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో



మోపిదేవిలో...

చింతలపాటి రామకృష్ణ పంచాగ శ్రవణం చేశారు. గౌరవ అధ్యక్షుడు నూకల సాంబశి రావు, బాపిరాజు, కార్యదర్శి పూర్ణచంద్రరావు, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు. సీనియర్ వాకర్లను సన్మానించారు. శివాలయలంలో పాలక మండలి అధ్యక్షుడు కుటుంబరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూర్యప్రకాశశాస్త్రి ప ంచాగ పఠనం చేశారు. విష్ణు ఆలయంలో చైర్మన్ లోయ చింతయ్య ఆధ్వర్యంలో పంచాంగ పఠణం చేశారు.

గుడ్లవల్లేరులో పంచాంగ శ్రవణం

ఉయ్యూరులో...

నలుగురు విద్యార్థులు దత్తతు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మైత్రి ఫౌండేషన్ ద్వారా బాలబాలికల కోసం చేపడుతున్న భరోసామీది - భవిష్యత్తు బాలలది అనే కార్యక్రమం నచ్చి చిలకలపూడి ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయురాలు కె.అనిత స్థానిక కెఎన్‌హెచ్ నొబుల్ బాయ్స్ హాస్టల్ లో నివసిస్తున్న నలుగురు పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారి పోషణకు అవసరమైన ఖర్చుల నిమిత్తం మైత్రీ ఫౌండేషన్ ద్వారా 18 వేల రూపాయలు చెక్కును హాస్టల్ యాజమాన్యం వారికి మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె.వేణుకుమార్, కార్యదర్శి రాధాకష్ణ, సభ్యులు రామకష్ణ మాస్టారు, రిలాక్స్ ప్రసాద్,తోకల రమేష్ పాల్గొన్నారు.

69వ సారి రక్తదానం



ప్రజాశక్తి-చల్లపల్లి: పామర్రు మండలం కురుమద్దాలకు చెందిన వద్ధురాలు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విషయం తెలుసుకున్న చల్లపల్లికి చెందిన కస్తూరి విజయకుమార్ స్వచ్ఛందంగా మచిలీపట్నం వెళ్లి గురువారం రక్తదానం చేశారు. రక్తదాత విజయకుమార్ రక్తదానం చేయటం ఇది 69వ సారి. ఉగాది పండుగ రోజున రక్తదానం చేసి వృద్ధురాలిని కాపాడిన ఆయనను పలువురు అభినందించారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని వెన్నూతల గ్రామంలో సర్వీస్ వైర్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. రెండు బస్తాల మినుములు, 3 కాసుల బంగారం, వెండి, రూ.1.80 లక్షల నగదు, ఇంటి వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయని యజమాని తోట మాధవరావు తెలిపారు. రూ.5 నుండి 6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని వాపోయాడు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసి వివరాలు సేకరించారు. గ్రామ సర్పంచ్ టివి రామ్మోహన్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

22న లంకమ్మ జాతర

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారి వార్షిక జాతరకు ముహూర్తం నిర్ణయించారు. మంగళవారం సిద్ధాంతి రామ పణి శర్మ ఈనెల 22వ తేదీన లంకమ్మ అమ్మవారి జాతరకు ముహూర్తం నిర్ణయించారు. 17వ తేదీ బుధవారం మధ్యాహ్నం అమ్మవారిని ఆలయం నుండి వెలుపలికి తీసుకురావడం అనంతరం గ్రామోత్సవానికి బయలుదేరుతుంది. 22వ తేదీ వరకు గ్రామోత్సవం నిర్వహించిన అనంతరంఉదయం 10:45 నిమిషాలకు అమ్మవారు ఆలయానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, ఈవో యార్లగడ్డ వాసు పాల్గొన్నారు.

పురందేశ్వరి వ్యాఖ్యలపై మండిపాటు

ప్రజాశక్తి-కంకిపాడు: బిజెపి, ఎన్‌డిఎ నిజస్వరూపం పురంధేశ్వరి వ్యాఖ్యలతో బయటపడిందని కాంగ్రెస్ పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి వెలశెల సుబ్రహ్మణ్యం అన్నారు. యుపిఎ కాంగ్రెస్ హయాంలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. బిజెపి, ఎన్‌డిఎ భాగస్వామి పక్షాలు ఇప్పటికీ ముస్లిం మైనారిటీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. బిజెపి ప్రజలను వర్గాలుగా, మతాలుగా, కులాలుగా విడగొట్టి పరిపాలిస్తుందన్నారు.

సిఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెల్లి విల్సన్; ఓబులేసు, వనజ

సిఆర్ పోరాటాలతోనే భూ సంస్కరణలు : జెల్లి విల్సన్

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఐ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) భూ పోరాటాల ఫలితంగానే దేశంలో భూ సంస్కరణలు అమలు జరుగుతున్నాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతి కార్యక్రమం స్థానిక దాసరి భవన్‌లో మంగళవారం జరిగింది. సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు శ్రేణులు చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కషి చేస్తున్నాయన్నారు. పెద్ద భూస్వామి కుటుంబంలో జన్మించిన సీఆర్ తన జీవితాన్ని బడుగుజీవుల కోసం అంకితం చేశారని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు నుంచి తాను ప్రేరణ పొందినట్లు చెప్పారు. ముందుగా చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు అక్కినేని వనజ, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి. ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతా శుభమే జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధిదిశగా పయనిస్తాయంటూ అందరినీ ఆశీర్వదించారు. మేష రాశి నుంచి మీన రాశి వరకు ఫలితాలను వివరించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడికి ఓ ప్రత్యేకత ఉందని.. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు అనే ఆరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి మనిషి జీవితానికి అవసరమైన, జీవితంలో మిళితమైన సమతా సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ప్రతి మనిషి జీవితంలో వివిధ రూపాల్లో అభివద్ధి కనిపించాలని, ఇది మన జీవితంలో మరో గొప్ప తెలుగు సంవత్సరం అవుతుందని ఆకాంక్షించారు. మే 13న ఎన్నికలు జరగనున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు జాతికి చాలా ముఖ్యమైన పండగ ఉగాది అని, ఇది మనిషి జీవితంలో నూతన శకానికి నాందిగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా ఉగాదిని గొప్పగా జరుపుకుంటారని, ఇదే విధంగా తెలుగు సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆరు రుచుల్లో ఏ రుచి అయినా గొప్పదే అని చెబుతూ జీవితం అనేది సమతుల్యంగా ఉండాలని, చక్కగా ఉండాలని చెప్పడమే ఉగాది పచ్చడి విశిష్టతని పేర్కొన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో సకల మానవాళికి, మనందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఉగాది వేడుకలు కలెక్టరేట్‌లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉగాది అనేది తెలుగువారు గొప్పగా చేసుకునే పండగ అని, జీవితంలో అన్నింటిని సమభాగంగా చూపించేదే ఆరు రుచుల ఉగాది పచ్చడని, ఇందులో ఒక్కో పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక అని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, అందుకే ఆరోగ్య సంరక్షణ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో రైతులు పాడి పంటలతో ఆనందంగా ఉండాలని, పశు సంపద బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టతకు వీలుకల్పించే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. వేడుకల్లో భాగంగా రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు చెందిన వేద పండితులను సత్కరించారు. వేద పండితులు అతిథులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఘంటసాల సంగీత నత్య కళాశాల విద్యార్థుల నత్య ప్రదర్శనలు ఉగాది వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యనమలకుదురు కొండ ప్రాంత ఇళ్లను తొలగించొద్దు

తహాశీల్దారుకు బాధితుల వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యనమలకుదురు కొండ ప్రాంత నిర్వాసితులకు రక్షణ కల్పించాలని కోరుతూ పెనమలూరు తహాశీల్దారుకు మంగళవారం కొండ పోరంబోతు సర్వే నెంబరు 14లోని నివాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నివాసితులు షేక్ లాల్ బి, షేక్ మున్నీ మాట్లాడుతూ యనమలకుదురు కొండ వెనుక, కొండను ఆనుకొని సుమారు 60 కుటుంబాల వారు గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని వివరించారు. ఈఇళ్లను తొలగిస్తే వారంతా రోడ్డున పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇళ్ల తొలగింపునకు ఒప్పుకున్నారని కొంత మంది చెపుతున్నారని, అది వాస్తవం కాదని అన్నారు. ఇక్కడ నివసించేవారెవనూ ఇళ్ల తొలగింపునకు ఒప్పుకోలేదన్నారు. కొంత మంది కుట్ర

పన్ని తప్పుడు సమాచారం ఇస్తున్నారని తహాశీల్దారుకు వివరించారు. ఇళ్లను తొలగించకుండా తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

దుర్గగుడిలో ప్రత్యేక పూజలు

వెండి రథం ఊరేగింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఉగాది సందర్భంగా విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో మంగళవారం ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగల వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు దంపతులు శ్రీ గంగాదుర్గా సమేత మల్లేశ్వరస్వామి వార్ల వెండి రధోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు కోలాటం, సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈఊరేగింపు నెహ్రూబొమ్మ సెంటర్, రమణయ్య కూల్డ్రింక్ షాపు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుంది. అక్కడ పూజలు నిర్వహించి బ్రాహ్మణ వీధి మీదుగా తిరిగి మహామండపానికి చేరుకుంది.

'రాగూర్'లో ఉగాది సంబరాలు

మహిళలకు పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది సందర్భంగా జ్యోతి మహిళా మండలి, ఠాగూర్ స్మాకర గ్రంధాలయం సంయుక్త అధ్వర్యంలో మంగళవారం మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో మహిళలు చురుకుగా, ఆసక్తిగా పాల్గొని తమలోని సజనాత్మకతకు పదును పెట్టి రకరకాల రంగవల్లులు వేశారు. రంగులతో వాటిని అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారిణి కె.రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఇంటి పనుల్లో తీరిక లేకుండా ఉండటం కాదని, ఆట , పాటల్లో కూడా రాణించాలని, వారిలోని సజనాత్మక శక్తిని బయటకు తెలియజేయాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి మహిళా మండలి అధ్యక్షురాలు గంధం ఝాన్సీ, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసిఎంసి, సోషల్ మీడియా సెల్ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కతిక శాఖ) డాక్టర్ రజత్ భార్గవ, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ.. కలెక్టర్ డిల్లీరావుతో కలిసి మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), సోషల్ మీడియా సెల్ కార్యకలాపాలను పరిశీలించారు. రాజకీయ ప్రకటనలకు ఇచ్చే ప్రి సర్టిఫికేషన్, మీడియా మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థల కార్యకలాపాలను ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు వారికి వివరించారు.

ఇంకా నిషేధిత జాబితాలోనే ఇనాం భూములు

నష్టపోతున్న బాధితులు

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని దశాబ్దాలుగా 25 వేల ఎకరాల ఇనాం భూములు నిషేధిత జాబితాలో మగ్గుతున్నాయి. వీటికి పరిష్కార మార్గం చూపడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దాదాపు ఏడెనిమిది సార్లు రిజిస్ట్రేషన్లు జరిగిన భూములు కూడా నిషేధిత జాబితాలో ఉండటంతో వివాహాలు, వైద్యం, అత్యవసరాలకు ఆస్తులను అమ్ముకోలేకపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూములకు సంబంధించి ఆర్డినెన్స్ కాలపరిమితి ముగిసినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో 3,500 ఎకరాలు, ఉమ్మడి గుంటూరు జిల్లాలో 6,700, కర్నూలు జిల్లాలో 4 వేలు, ప్రకాశం జిల్లాలో 4 వేల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 3,600 వేల ఎకరాలు, ఉభయగోదావరి జిల్లాలో 2,500, అనంతపురం జిల్లాలో 400 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 180 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయి.

ఇనాం భూముల చరిత్ర

స్వాతంత్రానికి పూర్వం రాజులు, జమీందారులు.... దేవాలయాలకు సేవలందించే వారి జీవనోపాధి కోసం సాగు భూములను ఇనాంగా ఇచ్చేవారు. రాజరిక, జమీందారీ వ్యవస్థలు రద్దు కావడంతో 1956లో అప్పటి ప్రభుత్వం ఇనాం చట్టం తీసుకువచ్చింది. ఇనాం సర్వీసుల భూముల అంశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాబితాలో ఉన్నందున అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. దీంతో అర్హులైన వారికి రైత్వారీ పట్టాలు మంజూరయ్యాయి. ఈక్రమంలో కొందరు అనర్హులకు కూడా భూములు అందాయి. 2013లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఇనాం ల్యాండ్ ఎబాలిషన్ చట్టం సవరణ జరిగింది. గతేడాది సెప్టెంబర్‌లో ఇనాం భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అసెంబ్లీలో చెప్పడంతో బాధితుల్లో ఆశలు చిగురించాయి. కానీ ఆ తర్వాత ఆమోదముద్ర వేయకపోవటంతో ఇనాం భూముల బాధిత రైతుల ఆశలు అడియాశలయ్యాయి.

ఆర్థికంగా నష్టపోతున్నాము

రాటకొండ రామ కోటేశ్వరరావు, ఇనాం భూముల బాధిత రైతుల సంఘం రాష్ట్ర నాయకులు

మేము ఆస్తులు ఉన్న పేదోళ్ళం. అధికారికంగా భూములు కొనుగోలు చేశాము. రిజిస్ట్రేషన్ల రూపంలో ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు చెల్లించాం. వివాదాలతో సంబంధం లేని మా భూములను అనవసరంగా నిషేధిత జాబితాలో చేర్చారు. రాష్ట్రపతి ఆమ్మెదం తెలిపినా అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. అధికారులను సంప్రదిస్తే ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదంటున్నారు. పిల్లల చదువులు, వివాహాలు, ఇతర అత్యవసర పనులు కోసం ఆస్తులను అమ్ముకోలేక బాధితులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

బిజెపి పాలనలో నిరంతరం దాడులు

సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉంగుటూరు: గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎలుకపాడు గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ పేదలకు అండ ఎర్రజెండా అని ఆ జెండా నాయకత్వాన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలనలో బడుగు వర్గాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, మహిళలపై అత్యాచారాలు, ఆకృత్యాలు నిత్యకృత్యంగా మారాయని అన్నారు. వీటిని ఖండించే స్థితిలో రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు లేవని విమర్శించారు. బిజెపి విధానాలను బలపరుస్తూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని అన్నారు. బిజెపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ రాష్ట్ర పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న సిపిఎంకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, వెన్నూతల గ్రామ సర్పంచ్ టివి రామ్మోహన్‌రావు, పులి శ్రీనివాసరావు, పిల్లి రాజారావు, సలీం, సుభాషిణి, కె ప్రసంగి, ఎం ప్రసంగి, కె రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

'రసమయి' ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రసమయి సాహితీ సమితి ఆధ్వర్యంలో మంగళవారం జగ్గయ్యపేట ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో రసమయి సాహితీ సమితి ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి రసమయి సాహితీ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత, తెలుగు ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఉగాది పండుగ ప్రాశస్త్యాన్ని వివరించి పంచాంగ పఠనంచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జగ్గయ్యపేట పట్టణ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అన్నెపాగ పద్మా సుందరరావు మాట్లాడుతూ ప్రకృతికి ప్రతిరూపం ఉగాది అని, పుడమి తల్లి పులకించిన రోజు ఏరువాకతో పురిటి గడ్డ బంగారు పంటలిస్తుందని, రైతులు ఆనందంగా ఈరోజు ఏరువాక జరుపుకుంటారని అన్నారు. ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశము యొక్క సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు పండుగతో ముడిపడి ఉంటాయన్నారు. కృష్ణాజిల్లా స్లిమ్మర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గోగుశెట్టి మహేష్ మాట్లాడుతూ ఉగాది పండుగ మనందరి జీవితాలలో వెలుగులు నింపాలని తద్వారా దేశం సుఖశాంతులతో సస్యశ్యామలమై నిలవాలని అన్నారు. అనంతరం తూములూరి ప్రసాద్ బాబు, దేశ పోగు రామయ్య, అద్దంకి సుధాకర్, దామాల రాణి, భీమాల కృష్ణ తదితరులు తమ కవితా గానాన్ని వినిపించారు. అనంతరం పాల్గొన్న కవులందరినీ రసమయి సాహితీ సమితి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలనాధికారిని ఆలేటి ప్రభ, సిబ్బంది రమేష్, మల్లికా, రాము, సత్యవతి, కోట ప్రభువు, జీరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల నేపాల్ దేశంలోని పొకారోలో జరిగిన తొమ్మిదవ అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని ఆరు బంగారు పతకాలు సాధించిన పట్టణానికి చెందిన చిట్యాల మోహన్‌రావు (ఏసు పాదం)ను రసమయి సాహితీ సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నందిగామ: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీఅభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య కోరారు. మంగళవారం నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ముప్పాళ్ళ పసుపులేటి శేఖర్, దర్శి సాయి వారి అనుచరులతో కలసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తంగిరాల సౌమ్య వారికి పసుపు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సౌమ్య మాట్లాడుతూ, ప్రభుత్వాని నూకలు చెల్లాయని ప్రజల నుంచి టీడీపీకి వస్తున్న స్పందన చూస్తే అది నిరూపితమైందని అన్నారు. టీడీపీ ప్రవేశపెడుతున్న సూపర్‌సిక్స్ ఫథకాలలో వద్ధ్యాప్య పింఛను రూ.4వేలు ఇస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పోయిందని, జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలు, వేద పండితులకు మంగళవారం నిత్యావసర సరు కులు పంపిణీచేశారు . శివాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జిల్లా ట్రెజరర్ నూకల సాంబశివరావు పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఈసందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవాకా ర్యక్రమాలు చేస్తున్నామని, ఉగాది పండుగ సందర్భంగా పదిమంది పేదలకు నిత్యా వసరాలు పంపిణీ చేయడం దైవకార్యక్రమంగా భావిస్తున్నామన్నారు. సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, శివాలయం చైర్మన్ కుటుంబరాజు, లయన్స్ క్లబ్ కార్యద ర్శి నల్లా శ్రీనివాస్, ప్రతినిధులు దినవహి ప్రసాద్, వూర కిషోర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు అభినందనలు

అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్‌కు జనసేన నేతలు మత్తి వెంకటేశ్వరరావు, సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తామని జనసేన పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్‌లు అఖండ మెజార్టీతో గెలవడం తథ్యమని ఈ సందర్భంగా జోస్యం చెప్పారు.

క్రీడా మైదానానికి నూతన సొగబులు

వాకర్స్ కృషితో రూ.13.50 లక్షలతో అభివృద్ధి

ప్రజాశక్తి-గన్నవరం: తాము చేసే పని శాశ్వతంగా ఉండాలని.. పది మందికి ఉపయోగపడాలనీ .. ఈ ఆలోచనతో ముందుకు సాగుతున్నారు వాకర్ అసోసియేషన్ సభ్యులు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని 13.50లక్షల రూపాయల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వాకర్లు అందరూ, దాతలు, ప్రజా ప్రతినిధులు తలో చెయ్యి వేసి ఆర్థికంగా నిధులు సమకూర్చుకుని వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేశారు. గత పదేళ్ల నాటి వాకర్ల కల సాకారం అయ్యింది. వాకర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మడుపల్లి బాలకష్ణ, కార్యదర్శి వీసం ప్రసాదరావు నేతత్వంలో పెద్దలు టి ఎస్ ఆర్ టి ప్రసాద్, ముక్కామల సుబ్బారావు, తిరువీధి వెంకయ్య, కెఎన్ బాబురావు సలహాలు, సంప్రదింపులతో క్రీడామైదానంలో అనేక అనేక బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికీ వాకర్స్ సభ్యులంతా కలిసి సుమారు 13.50 లక్షల వ్యయంతో గ్రౌండ్‌ని గ్రావెల్ మట్టి తో తరలించి రోలర్ చదును చేయించారు.100రోజుల పాటు వాకర్స్ శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు,చెత్తా చెదారం లేకుండా క్లీన్ చేశారు. ప్రత్యేకంగా ఉదయం ,సాయంత్రం వాకింగ్ చేసే వారికి కొత్త ట్రాక్ నిర్మించారు. ట్రాక్ వెంబడి మొక్కలు పెట్టారు. మద్యం , సిసాలు, చెత్త చెదారం పేరుకు పోయిన ఆడియన్స్ గ్యాలరీ ని శుభ్రంగా చేసి రంగులు , అందమైన చిత్రాలు వేశారు. 25 వేల మందికి అల్పాహారం పంపిణీ చేశారు. వ్యాయామం చేసి అలసి కాసేపు సేద తీరేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. త్వరలో పిల్లల కోసం జారుడు బల్లలు, జయింట్ వీల్.లాంటి పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. యోగా ,కరాటే నేర్చుకునే ప్రత్యేక ట్రాక్, ఈత కొలను ఏర్పాటు చేయనున్నట్లు వాకర్స్ గౌరవ అధ్యక్షులు టి. ఎస్. ఆర్. కె.ప్రసాద్ తెలిపారు.

క్రీడా మైదానంలో వసతులు

సుమారు అర కిలోమీటర్ పొడవు మరియు 15 అడుగులు వెడల్పుతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరిగింది. వాకింగ్ ట్రాక్ చుట్టూ మొక్కలు నాటడం, మొక్కలకు డ్రిప్ సిస్టం ద్వారా నీరు సరఫరా చేయటం జరిగింది. వాకింగ్ ట్రాక్ చుట్టూ విద్యుత్తు లైన్ ఏర్పాటుతో లైటింగ్ నిర్మాణం చేశారు. వాకింగ్ ట్రాక్ చుట్టూ మట్టి కొట్టుకొని పోకుండా ట్రాకుకు రెండు వైపులా రాళ్లతో ఫెన్సింగ్ నిర్మాణం, పోలీస్ సెలక్షన్స్ కు వెళ్లే విద్యార్థులకు మరియు క్రీడాకారులకు వారి అభ్యర్థన మేర దాతల సహకారంతో లాంగ్ జంప్ కోర్టు ఏర్పాటు చేసారు. వాకర్ సభ్యుల అభ్యర్థన మేరకు డయాబెటిక్ పేషెంట్స్ కొరకు '8' ఆకారంలో కోర్టు ఏర్పాటు చేసారు. గ్రౌండ్లో కాంపౌండ్ వాల్ లేని చోట దాతల సహకారంతో వైర్ ఫెన్సింగ్ ను ఏర్పాటు జరిగింది. దాతల సహకారంతో ట్రాక్ చుట్టూ సిమెంట్ బల్లలు పెట్టారు. స్టోర్ రూమ్ నందు వస్తువులు పెట్టుకొనుటకు ఒక దాత సహకారంతో ఐదు ఐరన్ రాక్స్ అందుబాటులోకి తెచ్చారు. ఆహార పదార్థాలు వితరణ చేయునప్పుడు గ్లాసులు పళ్ళాలు గరిటలు సమకూర్చారు. వాకర్స్ గ్రౌండ్ నందు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరములు ఏర్పరిచిన సందర్భముగా విద్యార్థులకు మరియు వాకర్స్ కు మన వాకర్స్ పుట్టినరోజు మరియు వివాహ దినోత్సవ మహోత్సవాల సందర్భంగా వచ్చిన విరాళాలతో 142 రోజులు సాయంత్రం సమయం అందు విద్యార్థులకు వాకర్స్ కు మజ్జిగ ,.ఫ్రైడ్ రైస్ ,రాగి జావా, ఫ్రూట్ సలాడ్స్, పులిహోర మొదలగు అల్పాహారములు సుమారుగా పది వేల మంది విద్యార్థులకు, వాకర్స్‌కు అందజేశారు.

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న వాకర్లు (ఫైల్)

అరాచకపాలనకు ముగింపు పలకాలి : సౌమ్య

రాష్ట్రంలో జగన్ అరాచక పాలన పారదో లేందుకు ప్రజలంతా సమయత్తం కావాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య పిలుపుని చ్చారు. మంగళవారం సాయంత్రం మండలంలోని అడవిరావులపాడు, రాఘవాపురం గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం గ్రామంలో తట్టమట్టి పోయ లేదన్నారు. వైసీపీ పాలనతో దోచుకోవడం, దాచుకోవడం మినహా అభివద్ధి లేదన్నారు. రోజు రోజుకు ఎన్డీయే కూటమి పై స్పందన పెరుగు తుందన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. దుష్ట శక్తిని ఓడించాలంటే మంచి శక్తులన్నీ కలవాలని, అరాచక పరిపాలనను అంత మొందించాలన్నారు. ఎన్డీఏ కూటమి లక్ష్యం ఒక్కటే వైసిపి పార్టీని కూకటివేళ్ళతో పెకిలించాలి ఏపీ అభివద్ధి చెందాలన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం: ప్రతి ఒక్కరూ వాకింగ్ ట్రాక్ ను పూర్తిస్థాయిలో అభిరుద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ సిహెచ్ రామకృష్ణ అన్నారు. మంగళవారం గన్నవరం బాలు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ గన్నవరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. గవర్నర్ రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ అధ్యక్షులు కె.వి.ఆర్ కిషోర్, కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి కోటేశ్వరరావులకు బాధ్యతలు అప్పగించారు. ఆహ్లాదకర వాతావరణంలో ప్రమాణ స్వీకారం చేశారు.రామకష్ణ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ వైజాగ్ లో ప్రారంభమై సౌత్ ఇండియా మొత్తం వ్యాపించిందని చెప్పారు.ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలన్నారు. వాకింగ్ ఇస్ థి బెస్ట్ మెడిసిన్ అని పేర్కొన్నారు. దీనికితోడు యోగా శిక్షణ ఇవ్వాలన్నారు. విజయవాడలో ఆరు గ్రౌండ్స్ లో వాకింగ్ ట్రక్ లు నిర్మాణం చేశారనీ, రెండు గ్రౌండ్స్ లో ఓపెన్ జిమ్ కు ఏర్పాటు చేశామన్నారు. గన్నవరం గ్రౌండ్ బాగా అభివృద్ధి చేశారనీ, గ్రౌండ్ చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయడం, వాకింగ్ ట్రక్ నిర్మాణం చేయడం అభినందనీయం అన్నారు. వాకర్స్ అందరూ సమిష్టిగా పనిచేయాలనీ సూచించారు. వాకింగ్ ట్రక్ అభివద్ధికి కషి చేసిన బాలకష్ణమూర్తుకి జిల్లా కమిటీలో స్థానం కల్పించామన్నారు. కొత్త కమిటీ కూడా ఇదే ఉత్సాహంతో పనిచేయాలన్నారు. గ్రౌండ్ అభివద్ధికి అందరినీ కలుపుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్‌కే ప్రసాద్, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి గౌసాని, న్యాయవాది తిరివీధి వెంకయ్య, గన్నవరం బాలరాజు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భవాని పాల్గొన్నారు.

మసీదులు ముస్తాబు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో పలు గ్రామాల్లో ఉన్న మసీదులు ఈద్గా రంగుల తో రంగులతో ముస్తా బవుతున్నాయి. ఈ మాసం పూర్తిగా ఖురాన్‌ను పూర్తిగా కంఠస్తం చేసి ఖురాన్ గ్రంథం అధ్యయనం చేస్తారు. ఐదు పూటలు క్రమం తప్పకుండా నమాజ్ ఆచరిస్తారు. అన్ని గ్రామాల్లో మతసామరస్యంగా అందరు కలిసి మెలిసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోవడం ఒకరినొకరు స్నేహంగా ఉండాలని కోరుకుంటారు. జుజ్జూరు గ్రామంలో గౌసియా జామియా ఈద్గా గ్రౌండ్‌లో పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ఈద్-ఉల్-ఫితుల్ ప్రత్యేక నమాజ్ చదవటానికి చేరుకుంటారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీరులపాడు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుంది. మండల కేంద్రంలో కోటి రూపాయలతో దాతల సహకారంతో మసీదు పునర్నిర్మాణం చేపట్టినట్లు మసీదు కమిటీ అధ్యక్షులు చిన్న మీరా హుస్సేన్ తెలిపారు. ఈద్-ఉల్-ఫితుర్ నవాజ్ చంద్రుడు దర్శనం కనిపించగానే ఈదుల్ పండుగ నిర్వహించుకోవడానికి సన్నాహాలు చేస్తారు.

పైలట్ సర్వీస్ స్టేషన్లో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎం.జి రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పైలట్ సర్వీస్ స్టేషన్‌లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కె.వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలట్ సర్వీస్ స్టేషన్ అధినేత ఎం.వి.వి.సత్య నారాయణ, మేనేజర్ కె.వెంకటప్పయ్య పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి దుర్గమ్మను ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు, హైకోర్ట్ న్యాయమూర్తులు దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి వి.సుజాత, వి.జ్యోతిర్మయి, రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి ముకేశ్ కుమార్ మీనా దంపతులు మంగళవారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఇఒ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. అనంతరం ప్రత్యేక పుష్పార్చన సేవలో పాల్గొన్నారు.

ముఖేష్ కుమార్ మీనా దంపతులు

17న శామ్‌సంగ్ ఎఐ టివి ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 17న శామ్ సంగ్ తాజా శ్రేణి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ టెలివిజన్ అవిస్కరణ జరుగుతుందని సంస్థ ఇన్‌ఛార్జి కె.ఈశ్వర్ తెలిపారు. ఎం.జి రోడ్డులోని సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. అతి పెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్ బ్రాండ్‌గా ఉన్న శామ్‌సంగ్ నూతన అవిష్కరణలకు నాంది పలుకుతుందన్నారు. ఇందులో క్యుఎల్‌ఇడి 8కె సిరీస్, నియో ఎల్ ఇ డి4కె సిరీస్, ఒఎల్ఇడి సిరీస్ టివిలను అవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశాన్ని ముంచిన, రాష్ట్రాన్ని వంచించిన

బిజెపి, వైసిపిలను గద్దె దించాలి

సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : దేశాన్ని ముంచిన, రాష్ట్రాన్ని వంచించిన బిజెపి, వైసిపిలను గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. విజయవాడ సింగ్‌నగర్ 63వ డివిజన్ రాజీవ్ నగర్ హుడా కాలనీ, పాయకాపురం ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి పాదయాత్ర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబురావు మాట్లాడారు. నీతివంతమైన రాజకీయాలతో దేశ ఐక్యత కోసం ప్రజలకు అండగా నిలిచే వామపక్షాలు బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విజయవాడ అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాలని పేదల కోసం అండగా ఉండే కమ్యూనిస్టులకు తమ ఓటును వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. గతంలో పనిచేసిన టిడిపి, మోడీ పరిపాలన అస్తవ్యవస్థంగా ఉందని మోడీకి టిడిపి, జనసేన, వైసిపి ప్రభుత్వాలు మద్దతు పలకటం దారుణమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దుర్మార్గ పరిపాలన చేశారని విమర్శించారు. గతంలో అమరావతి విషయంలో టిడిపి, బిజెపి, వైసిపి కలిసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాయని ఈ మూడు పార్టీలు కలిసి చెత్త పన్ను ఇంటి పన్ను గ్యాస్ పన్ను కరెంట్ పన్ను విపరీతంగా పెంచి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా విభజన హామీల ప్రకారం నిధులివ్వకుండా రాష్ట్రానికి అన్యాయం చేశాయని రాష్ట్రంలో పేదలకు ఉపాధి లేకుండా దెబ్బతీశాయని పెద్ద నోట్లు జిఎస్‌టి కరోనా ఈ విధంగా దేశాన్ని అతలాకుతలం చేశారని అన్నారు. ఈ పాపం బిజెపి ప్రభుత్వానిదని సిటీలో ప్రజలకు ఉపాధి అవకాశాలు లేవని అన్నారు. గతంలో టిడిపి ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు పేదల కోసం ఆలోచించే పరిస్థితిలో లేరని ఉపాధి కోసం యువత వేరే ప్రదేశాలకు వెళ్ళవలసి వస్తుందని చెప్పారు. వీటిలన్నిటిని అధిగమించాలి అంటే సిపిఎంకు ఓటు వేయాలని కమ్యూనిస్టులను బలపరచాలని కోరారు. పేదల నోట్లో మట్టి కొట్టిన బిజెపికి ప్రత్యక్షంగా పరోక్షంగా వైసిపి జనసేన టిడిపి ప్రభుత్వాలు మద్దతిస్తున్నాయని విజయవాడ అభివద్ధి చెందాలంటే కమ్యూనిస్టులను గెలిపించాలని బిజెపి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్‌లో చెల్లని ఓట్ల కంటే తక్కువగా వచ్చాయని 99శాతం ప్రజలు బిజెపిని తిరస్కరించాలని మళ్లీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆ పార్టీకి మద్దతు తెలిపి రాష్ట్రంలో బిజెపిని పెంచాలని చూస్తున్నాయని అదే విధంగా మోడీకి వైసిపి ప్రభుత్వం సపోర్ట్ చేస్తుందని ఎలాంటి దుశ్చర్యలు జరగకుండా ఉండాలంటే సిపిఎంకు ఓటు వేసి గెలిపించాలని కమ్యూనిస్టులకు మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు అధ్యక్షులు కె.దుర్గారావు రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి డివిజన్ ఇన్‌ఛార్జిలు రాంబాబు ఎస్‌కే పేరు నాగేశ్వరావు, బాబూరావు, సాంబిరెడ్డి, అమ్ములు, డివైఎఫ్ఐ నాయకులు, సిపిఎం మద్దతుదారులు, మహిళలు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న బాబూరావు

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కష్ణా మిల్క్ యూనియన్, విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణ లో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, గౌరవ అతిథి గజల్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలుగు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి రైతుల, వినియోగదారుల, ఎజెంట్ల, సమితి అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు అత్యధిక ధర, బోనస్‌తో పాటు పాడి రైతులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్క్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, పాలక వర్గ సభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్‌రావు, ఉయ్యూరు అంజి రెడ్డి, శ్రీ ఆర్జా వెంకట నగేష్ , చలసాని చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు పిన్నమనేని లక్ష్మి ప్రసాద్ , పలనాటి సత్యనారాయణ సమితి అధికారులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఉగాది వేడుకలు

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రారంభం, ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం 3 గంటలకు సుప్రభాతం సేవ, దేవతా మూర్తులకు స్నపనాభిషేకం నిర్వహించారు. అనంతరం, శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభించి, ఉగాది పచ్చడి యాత్రికులకు పంపిణీ చేశారు. యాత్రికుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లను ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు పర్యవేక్షించారు. సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు. ఉగాది సందర్భంగా ఆలయ బస్సు సర్వీసులు అన్ని ఉచితంగా నడిపారు. వేసవి దృష్ట్యా యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారు.

జగ్గయ్యపేట : వేదాద్రి గ్రామంలో గల కృష్ణానది తీరంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం క్రోది నామ సంవత్స ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాత్రికులందరికీ ఈ సందర్భంగా అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇఒ శిరపరపు హేమలత దేవి తెలిపారు. తిరుమలగిరి గ్రామములో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పుష్పాలంకరణ నిర్వహించి క్యులైన్లు ఏర్పాటు చేశారు. దర్శనానికి విచ్చేసిన యాత్రికులకు దాతల సహకారముతో మజ్జిగ, చల్లటి మంచినీరు పంపిణీ చేశారు. పోలీస్ సిబ్బంది సహాయ సహకారములు అందించారు. దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి మేళ్లచెరువు మండలం కందిబండకు చెందిన పొనగండ్ల వెంకటరెడ్డి, కల్పన, ఉమామహేశ్వర రెడ్డి రూ.1,00,116లు, వత్సవాయి మండలం వేములనర్వకు చెందిన రాచబంటి పురుషోత్తమరావు, త్రివేణి లు రూ.51116లు, గోపినేనిపాలెం వాస్తవ్యులు పుచ్చకాయల నారాయణరావు, మాధవి రూ.10116లు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు తిరునగరి రామకష్ణమాచార్యులు శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉగాది పర్వదినాన భక్తుల దర్శనం టిక్కెట్ల ద్వార రూ.1,90,550, ప్రసాదం విక్రయాల ద్వారా రూ.2,43,775 అన్నదాన విరాళం ద్వారా రూ.1,64,696లు, వాహనపూజల ద్వారా రూ.22,560లు ఆదాయం చేకూరిందని ఆలయసహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తెలిపారు.

కంచికచర్ల : తెలుగు సంవత్సరాది క్రోమ నామ సంవత్సర వేడుకలు మంగళవారం కంచికచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో ఉగాది పచ్చడి తయారు చేసి పంచాంగ శ్రవణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల సీజన్ కావటంతో అయా పార్టీల నాయకులు పార్టీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు.

వీరులపాడు : మండలం జుజ్జూరు కేంద్రంలో గుంటి వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సంబరాలు సోమేశ్వర స్వామి దేవాలయం టెస్ట్ ఛైర్మన్ గోపిశెట్టి నరసింహారావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం తెలుగు సంవత్సరాది తొలి ఉగాది పండుగ పర్వదినం వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వివిధ విభాగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి ఉగాది పురస్కారాలు అందించారు. ఆలయ అర్చకుల పెద్దలు మర్రేబోయిన గోపరాజు, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ దత్తత దేవాలయ అర్చకులు పరాంకుశం. అచ్చుతాచార్యులు, ఇటీవలనే పదవి విరమణ పొందిన ఆలయ ఉద్యోగి నల్లురి వెంకటేశ్వరావు, గ్రామ పురోహితులు భైరవభట్ల నరసింహమూర్తి, శ్రీ శివ సాయి సేవా సంఘం పరిటాల వారిని ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు ఘనంగా సత్కరించి ఉగాది పురస్కారాలను అందించారు.

విజయవాడ కనకదుర్గ గుడిలో ఉగాది వేడుకల దృశ్యం

వత్సవాయి : ఉగాది వేడుకలు, మండలంలోని లింగాల శివాలయం, చిట్యాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వత్సవాయి వత్సవాయి అమ్మ తల్లి దేవాలయంలో ఉగాది పర్వదిన సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, పురుషులు, భక్తులు, పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టారు. దేవాలయాలు పెద్ద ఎత్తున యాత్రికులతో రద్దీ పెరిగింది. క్యూలైన్‌లో గంటల తరబడి నిలబడటానికి నానా అవస్థలు పడ్డారు. ఆలయ అధికారులు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

విసన్నపేట : మండల జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ ఉగాది పచ్చడి, మిఠాయిలు పంపిణి చేశారు. ఈరోజు కార్యక్రమం లో మండల అధ్యక్షులు షేక్ యాసీన్ మండల టౌన్ కమిటి సభ్యులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు , ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్‌లు నందిగామ, చందర్లపాడు వైసీపీ కార్యాలయాలలో ఉగాది వేడుకలు నిర్వహించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.